తాగునీటికి తండ్లాట..

- ఒంటిగుడిసెలో ఆదివాసీల ఇక్కట్లు
- పనిచేయని సోలార్ పంపుసెట్
- పట్టించుకోని అధికారులు, పాలకులు


బోరు వద్ద తాగునీటి కోసం నిరీక్షిస్తున్న ఆదివాసీలు

పాల్వంచరూరల్: అసలే వేసవికాలం అందులో ఉన్నబోరు పనిచేయడం లేదు. తాగునీటి కోసం రెండు కిలోమీటర్లు కాలినడకన వెళ్తే తప్ప నీళ్ల దొర కని దయనీయ పరిస్థితి ఎదుర్కొంటున్నారు ఒంటి గుడిసెకు చెందిన ఆదివాసీ గిరిజనులు. మండల పరిధి మందేరకలపాడు గ్రామపంచాయతీలోని ఒంటిగుడిసె గ్రామంలో 40 ఆదివాసీ గిరిజన కుటుంబాలు సుమారు వందమంది నివాసం ఉం టున్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన సోలార్ పం ప్‌సెట్ పనిచేయకపోవడంతో గిరిజనులు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తాగునీటి కోసం అడవిలో రెండు కిలోమీటర్లు నడిచి వెళ్లి వాగు నుంచి నీళ్లు తెచ్చుకుంటూ పడరాని పాట్లు పడుతున్నారు. ఇబ్బందులు తట్టుకోలేని ఆదివాసీ గిరిజన మహిళలు ఖాళీ బిందెలతో నాలుగు రోజుల క్రితం ఉల్వనూరు వైపు వెళ్తున్న కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు వాహనాన్ని అడ్డుకుని రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు. మందరే కలపాడు వద్ద మిషన్ భగీరథ పంప్‌హౌజ్ ఉన్నా ఒంటిగుడిసెకు పైపులైన్ ఏర్పాటు చేయక పోవడం తో గిరిజనులు తాగునీటి కోసం నిత్యం ఇబ్బందు లు పడుతున్నారు. ఒకవైపు సీఎం కూడా ఆదివాసీ గిరిజన గూడేలకు మిషన్ భగీరథ పైపులైన్ నిర్మాణం చేసి తాగునీటి ఇబ్బందులు తీర్చాలని ఆదేశాలు ఇచ్చినా ఆచరణలో అమలు జరగడం లేదు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిదులు స్పందించి తాగునీటి సమస్య పరిష్కరించాలని ఆదివాసీలు వేడుకుంటున్నారు.


అడవి నుంచి నీళ్లు తెచ్చుకుంటున్న మహిళలు

ఎవరూ పట్టించుకోవడం లేదు



తాగునీటి ఇబ్బందులను ఎదుర్కొంటున్న ఆదివాసీ గిరిజనులను అటు అధికారులు కానీ, ఇటు ప్రజాప్రతినిధులు కానీ ఎవరూ పట్టించుకోవడం లేదు. దీంతో ప్రతిరోజూ తాగునీటి కోసం దూర ప్రాంతాలకు వెళ్లి వాగు నుంచి నీళ్లు తెచ్చుకుంటూ అవస్థలు పడుతున్నాం.

– పద్దందేవి

చెలిమ నీళ్లు తెచ్చుకుంటున్నాం



ఎండాకాలంలో గ్రామంలో తాగునీరు అందించే బోరు పనిచేయకపోవడంతో తాగు నీటికోసం మైలుదూరం కాలినడకన అడవిలోకి వెళ్లి వాగులో చెలిమ తీసుకుని అందులో నుంచి నీళ్లు తెచ్చుకుంటున్నాం. మిషన్ భగీరథ పైపులైన్ నిర్మాణం చేసి తాగునీటిని అందించాలి.

– కుంజా రామక్క

భూగర్భజలాలు అడుగంటాయి



భూగర్భజలాలు అడుగంటి బోరు నుంచి నీళ్లు రావడం లేదు. పలుమార్లు మరమ్మతులు చేసి తాగునీరు అందించాం. ఫ్లషింగ్ కూడా చేయించడం జరిగింది. కొత్తగా బోరు వేయాలంటే ఫారెస్టు అధికారులు అంగీకరించడం లేదు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం.

– నీలావతి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ

క్లుప్తంగా

తాగునీటి సమస్యకు పరిష్కారం

ఇల్లెందు: పట్టణంలోని ఒకటో వార్డు సుంద రయ్య చర్చి ఏరియాలో చాలారోజులుగా మం చినీటి సమస్యను ఎదుర్కొంటున్న అక్కడి బస్తీ ప్రజలకు దాహార్తిని తీర్చేందుకు అధికారులతో వెళ్లిన మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటే శ్వరరావు అక్కడిక్కడే పరిష్కరించారు. రోడ్డు, కాలువలు, ఇంటి నంబర్లు కావాలని ప్రజలు కోరారు. స్థానిక ఎమ్మెల్యే సహకారంతో నూత నంగా ఏర్పడిన సుందరయ్య చర్చి ఏరియా సమస్యలు పరిష్కరిస్తానని, అధైర్యపడాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు. చైర్మన్ డీవీ వెంట ఏఈ శంకర్, భగీరథ డీపీఎం విజయ్, ఫిట్టర్ ఫయాజ్, వాసు, నారాయణ, ఈశ్వర్, భద్రం, వర్క్ ఇన్‌స్పెక్టర్ సాయి పాల్గొన్నారు.

గ్రంథాలయానికి కూలర్ వితరణ


కూలర్ అందజేస్తున్న రవికుమార్

కొత్తగూడెంఅర్బన్: జిల్లా గ్రంథాలయానికి రైల్వే అసిస్టెంట్ లోకో పైలట్ డి.రవికుమార్ కూలర్‌ను మంగళవారం వితరణ అందజే శారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండి గల రాజేందర్ మాట్లాడుతూ.. లోకో పైలట్ రవి నిరుద్యోగిగా ఉన్న రోజుల్లో గ్రంథాలయం పై ఆధారపడి కష్టపడి చదువుకొని అసిస్టెంట్ లోకో పైలట్‌గా ఉద్యోగం సంపాదించాడని, ఆయన చదువులకు సహకరించిన గ్రంథాల యానికి, ఉద్యోగి హోదాలో కూలర్ అందిం చడం గర్వకారణమని చెప్పారు. ఎందరో నిరు ద్యోగులను గ్రంథాలయాలు ఉద్యోగులుగా తీర్చిదిద్దాయని, అలాంటి దేవాలయాలపై గౌరవంతో సహాయ సహకారాలు అందిం చడం అభినందనీయం అన్నారు.

ఆయిల్‌పాం సాగుతో రైతులకు లాభం


మాట్లాడుతున్న సతీష్‌ఖండేల్‌వాల్

ఇల్లెందురూరల్: ఆయిల్‌పాం సాగు ద్వారా రైతులకు బహుళ ప్రయోజనాలు ఉంటాయని వ్యవసాయశాఖ ఏఈఓ శృతి, పారా లీగల్ వలంటీర్లు సతీష్‌ఖండేల్ వాల్, రామకృష్ణ అన్నారు. మండలంలోని సుదిమళ్ల రైతువేదిక లో మంగళవారం రైతులకు ఆయిల్‌పాం సాగు, ప్రధానమంత్రి కిసాన్ నగదు పథకంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆయిల్‌పాం పట్ల ఆసక్తి ఉన్న రైతులకు మొక్కలు మొదలు ప్రతిదశ లోనూ వ్యవసాయశాఖ సహకారం అందిస్తుం దని చెప్పారు. రైతు వేదికలో ప్రతి మంగళ వారం, శుక్రవారం న్యాయ సలహాలు ఇవ్వను న్నట్లు చెప్పారు. ఆయా తేదీలలో ప్రభుత్వం నియమించిన పారాలీగల్ వలంటీర్లు సతీష్ ఖండేల్ వాల్, రామకృష్ణ అందుబాటులో ఉం టారని పేర్కొన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

వాటర్ డ్రమ్ముల పంపిణీ


డ్రమ్ములు అందజేస్తున్న సర్పంచ్ పద్మ

పాల్వంచరూరల్: మండలంలోని బంద్రుగొండ గ్రామపంచాయతీ కొయ్యగట్టు గ్రామంలోని ఆదివాసీ గిరిజనులకు ఐటీడీఏ మంజూరు చేసిన 41 వాటర్ డ్రమ్ములను సర్పంచ్ వగ్గెల పద్మ మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్ర మంలో కార్యదర్శి టి.నారాయణ, పంచాయతీ కార్యదర్శులు ఇ.వెంకటప్పయ్య, సీహెచ్.రమ ణ, స్థానికులు మడకం భద్రయ్య, పద్దం లక్ష్మయ్య, మడవి జోగారావు, పద్దం భద్రయ్య, దేవి, లలిత, జ్యోతి, సోడె లక్ష్మి, మడివి రాము, సురేష్, గంగరాజు, సంతోష్, దేవా తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరిపై కేసు నమోదు

కొత్తగూడెంఅర్బన్: దాడి సంఘటనలో ఇద్ద రిపై మంగళవారం త్రీటౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలు.. త్రీటౌన్ ఎస్సై సోమేశ్వర్ కథనం ప్రకారం.. బూడిదగడ్డకు చెందిన మస్తాన్, గణేష్‌బస్తీకి చెందిన నాగ రాజు స్నేహితులు. ఈ క్రమంలో మస్తాన్ భార్యకు నాగరాజు ఫోన్ పేలో డబ్బు పంపిం చాడు. ఈ విషయం తెలిసిన మస్తాన్ తన భార్యను నిలదీయడంతో వారి మధ్య గొడవ జరిగింది. విషయాన్ని మస్తాన్ భార్య నాగ రాజుకు తెలియజేసింది. దీంతో నాగరాజు గాజులరాజం బస్తీకి చెందిన కిరణ్‌ను తీసుకొని సోమవారం అర్ధరాత్రి మస్తాన్ ఇంటికి వెళ్లి మరణాయుధాలతో దాడి చేశారు. మస్తాన్ మంగళవారం త్రీటౌన్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జేకే ఓసీలో సింగరేణి డైరెక్టర్ పర్యటన

ఇల్లెందు: సింగరేణి జేకే ఓసీలో డైరెక్టర్ (ప్రాజెక్టు అండ్ ప్లానింగ్) జి.వెంకటేశ్వర‌రెడ్డి పర్యటించి పరిశీలించారు. మంగళవారం జేకే ఓసీ పని స్థలాలను సందర్శించారు. రోజువారీ బొగ్గు ఉత్పత్తి రవాణా ఓబీ బ్లాస్టింగ్ లోడింగ్ పనులను పరిశీలిం చారు. మాట్లాడుతూ.. బొగ్గు ఉత్పత్తి రవాణా రోజువారీ లక్ష్యాలను అధిగమించాలని, వర్షాకాలం లో బొగ్గు ఉత్పత్తి రవాణాకు ఎటువంటి ఆటంకం లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ఓసీలో ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున ఉద్యో గుల రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. రక్షణతో కూడిన ఉత్పత్తిని తీయాలని సంస్థ నిర్దేశిం చిన లక్ష్యాలను అధిగమించాలని కోరారు.

ఆయన వెంట జీఎం షాలేము రాజు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ శ్రీనివాసు, ప్రాజెక్టు ఆఫీసర్ బొల్లం వెంకటేశ్వర్లు, మేనేజర్ పూర్ణచందర్, ప్రాజెక్టు ఇం జనీర్ చిన్నయ్య, సర్వే అధికారి నాగేశ్వరరావు, సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.


ఓసీని పరిశీలిస్తున్న వెంకటేశ్వరరెడ్డి

'డబుల్' లబ్ధిదారుల ధర్నా



ధర్నా చేస్తున్న బాధితులు

జూలూరుపాడు: డబుల్ బెడ్ రూం లబ్ధిదారులకు ఇళ్లు అప్పగించాలని డిమాండ్ చేస్తూ పాపకొల్లు గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట బాధితు లు మంగళవారం ధర్నా నిర్వహించారు. సుమారు గంటన్నరకు పైగా మండుటెండలో ప్లకార్డులతో ఆందోళన చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ.. ఎనిమిది రోజులుగా ఆందోళన చేస్తున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించు కోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మాకు కేటాయించిన ఇళ్లు మాకు అప్పగించే వరకు ఆం దోళన కొనసాగిస్తామన్నారు. ఈ సమయంలో సర్పంచ్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన గ్రామసభకు హాజరై ఆందోళనకారులతో మాట్లాడకుండానే వెళ్లిపోగా, గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉన్న సెక్రటరీ బయటకు రాలేదు. దీంతో లబ్ధిదారులు ఎండ తీవ్రత తాళలేక ఆం దోళన విరమించి అక్కడ నుంచి నిరాశతో ఇళ్లకు వెళ్లిపోయారు. కార్యక్రమంలో లబ్ధిదారులు భూక్యా శాంతి, ధరంసోత్ మాధవి, బోడా శారద, ధరావత్ మింటీ, భూక్యా వీరమ్మ, భూక్యా సరోజ, వాంకు డోత్ సావిత్రి, భూక్యా జమ్లీ, బోడా శిల్ప, గుగులోత్ పావని, గుగులోత్ రాజ్లీ, అజ్మీర సంధ్య, బానోత్ సాలీ పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కరించండి

జూలూరుపాడు: స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ లావుడ్యా సోనీ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం సజావుగా సాగింది. మండల కేంద్రంలో డ్రెయినేజీ నిర్మాణ పనుల కారణంగా మిషన్ భగీరథ పైపులు పగిలిపో వడంతో తాగునీటి సరఫరా నిలిచిపోయి రెండేళ్లు అవుతున్నా పైపులైన్ పునరుద్ధరణ పనులు ఎం దుకు చేపట్టడం లేదని వెంగన్నపాలెం సర్పంచ్ గలిగె సావిత్రి ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కృష్ణవేణి, ఆర్ అండ్‌బీ ఏఈ లఖన్ నాయక్‌లను నిలదీశారు. మిషన భగీరథ నీటి సరఫరా పలు గ్రామాల్లో సక్ర మంగా జరగడం లేదని, తాగునీటి సమస్య పరిష్క రించాలని పలువురు ప్రజాప్రతినిధులు కోరారు. సీసీ రోడ్లు నిర్మించి నెలలు గడుస్తున్నా బిల్లులు రాలేదని పీఆర్‌ఏ నాగేంద్రను ప్రజాప్రతినిధులు ప్రశ్నించారు. ఏఓ ఎస్.రఘుదీపిక మాట్లాడుతూ.. నకిలీ విత్తనాలను అరికట్టేందుకు అన్ని చర్యలు తీసు కుంటున్నట్లు చెప్పారు. రైతులు పత్తి, ఆయిల్ పాం సాగుపై దృష్టి సారించాలని, అదేవిధంగా కందు లు, పెసర, మినుము, వేరుశనగ వంటి చిరుధాన్యా లను సాగు చేయాలని సూచించారు. పలుశాఖల అధికారులు ప్రగతి నివేదికలు చదివి వినిపించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు భూక్యా కళావతి, వైస్ ఎంపీపీ గాదె నిర్మల, తహసీల్దార్ శారద, ఎంపీడీఓ కేవస్ వెంకటేశ్వరరావు, ఎంఈఓ గుగులోత్ వెంకట్, పశువైద్యాధికారి బానోత్ బద్దూ లాల్, విద్యుత్‌శాఖ సతీష్, ఐసీడీఎస్ సీడీపీఓ నిర్మ లజ్యోతి, ఏపీఎం సత్యనారాయణరాజు, ఎంపీఓ కృ ష్ణ, ఈజీఎస్ ఏపీఓ రవి, డీఆర్‌ఓ లక్ష్మీనర్సు, ఎంపీ టీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.


ప్రగతి నివేదికను చదువుతున్న ఏఓ రఘుదీపిక

రేపు ఎమ్మెల్యే ఆఫీసులు ముట్టడి

కొత్తగూడెంఅర్బన్: ఎస్టీ జాబితాలో బీసీ కులాలను కలిపేందుకు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ తీర్మానం బిల్లును రద్దు చేయాలని కోరుతూ.. 25వ తేదీన జరుగనున్న రాష్ట్రంలోని 12 గిరిజన ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయాల ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆదివాసీ ఐకాస రాష్ట్ర కన్వీనర్ వాసం రామకృష్ణదొర మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

కేసీఆర్ ప్రభుత్వం రాబోయే ఎన్నికల్లో ఓటు బ్యాంకు రాజకీయం కోసం 35 లక్షల మంది బీసీ కులాలను కలిపే ప్రయత్నాన్ని ఆదివాసీలు అడ్డు కోవాలని, వివిధ కులాలను కలపటం వలన ఇప్పు డిప్పుడే ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో అభి వృద్ధి చెందుతున్న ఆదివాసీల ఉనికి ప్రమాదకరం లో పడే పరిస్థితి ఉందని, గిరిజన ఎమ్మెల్యేలందరూ ట్రైబల్ అడ్వైజర్ కమిటీ టీఏసీలో తీర్మానం చేయ కుండా ఎలా బిల్లు పాస్ చేస్తారని, తీర్మానాన్ని రద్దు చేయాలని గిరిజన ఎమ్మెల్యేలపై పెద్ద ఎత్తున ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రం లోని ఆదివాసీల సంఘాలన్నీ జాతి ప్రయోజనాలు దృష్ట్యా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

నేడు గణేష్ ఆలయ షాపులకు వేలంపాట

కొత్తగూడెంటౌన్: శ్రీవిజయ విఘ్నేశ్వరస్వామి దేవస్థానం (గణేష్‌టెంపుల్)కు చెందిన నాలుగు షాపులకు బుధవారం బహిరంగ వేలంపాట నిర్వహించనున్నట్లు మంగళవారం ఆలయ ఈఓ సులోచన ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. గణేష్ టెంపుల్‌కు చెందిన ఐదు షాపు లు.. కొబ్బరికాయలు, పూజా సామగ్రి అమ్మ కాల కోసం బహిరంగ వేలంపాటను ఉదయం 10 గంటల నుంచి నిర్వహించనున్నట్లు ఆసక్తి కలిగినవారు తగు డిపాజిట్ చెల్లించి, పాటలో పాల్గొనాలని తెలిపారు. ఆలయానికి సంబం ధించిన 5, 6, 9, 15 షాపులను మూడు సంవ త్సరాల పాటు కిరాయికి ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్నవారు మరిన్ని వివ రాలకు దేవస్థానంలోని టికెట్ కౌంటర్‌లో సం ప్రదించాలని సూచించారు.

ఉద్యమకారుల అరెస్టును ఖండిస్తున్నాం..

పాల్వంచ: పాదయాత్ర చేస్తున్న తెలంగాణ ఉద్యమకారుల నాయకులను అరెస్ట్ చేసి బోడు పోలీస్ స్టేషన్‌కు తరలించడాన్ని ఖండిస్తున్నా మని తెలంగాణ ఉద్యమకారుల సమాఖ్య సెక్ర టరీ జనరల్ గొల్లపల్లి దయానందరావు, 1969 ఉద్యమకారుల సంఘం అధ్యక్షుడు వి.శాంతి రాం, మలిదశ ఉద్యమకారుల సంఘం అధ్య క్షుడు ఎం.పురుషోత్తం ఒక ప్రకటనలో మంగళ వారం తెలిపారు. ఉద్యమకారులకు రాజకీయ, సామాజిక, ఆర్థిక న్యాయం చేయాలని శాం తియుతంగా ప్రగతి భవన్ వరకు చేపట్టిన పాదయాత్రకు భగ్నం కలిగించి, సయ్యద్ రషీద్‌ను అరెస్ట్ చేయడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. కేసీఆర్‌ను కలిసి వినతిపత్రం అందిం చే వరకు పాదయాత్ర కొనసాగుతుందని పేర్కొన్నారు.

అడ్డగోలుగా సీసీ రోడ్ల నిర్మాణం

టేకులపల్లి: మండలంలోని 36 గ్రామ పం చాయతీల్లో గతంలో, ప్రస్తుతం గ్రామాల్లో సీసీ రోడ్లను అడ్డగోలుగా నిర్మించారని కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ టేకులపల్లి మండల అధ్యక్షుడు బాణోతు సరిలాల్ నాయక్ ఆరోపించారు. ఈ మేరకు మంగళవారం విలేకరులతో మాట్లా డారు. అధికారులు, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో నాసిరకంగా రోడ్లు నిర్మించారని, సైడు కాలువ లు నిర్మించకుండా రోడ్లు నిర్మించడమేమిటని ప్రశ్నించారు. రోడ్లు నిర్మించిన తరువాత సైడ్ బర్మ్ పోయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని దీం తో ప్రమాదాలు జరుగుతున్నాయని వాపో యారు. మండలంలోని అన్ని గ్రామాల్లో నిర్మిం చిన సీసీ రోడ్లపై సమగ్ర విచారణ చేపట్టాలని, సైడ్ బర్మ్ పోయించాలని, డ్రెయినేజీలు నిర్మిం చాలని డిమాండ్ చేశారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

సుజాతనగర్: సుజాతనగర్ గ్రామ పంచాయతీ గొల్లగూడెం గ్రామంలో మంగళవారం విద్యు దాఘాతానికి గురై ఓ గేదె మృతి చెందింది. వివరాలు.. జంగిలి నర్సయ్యకు చెందిన గేదె మేత కోసం పంట పొలాలకు వెళ్లింది. ఇటీవల వచ్చిన గాలి, దుమ్ము కారణంగా ఓ విద్యుత్ స్తంభంపైనున్న ఇన్సులేటర్ పగిలి విద్యుత్ తీగ కింద పడింది. ఈ క్రమంలో గేదెకు ఆ వైరుకు తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. గేదె విలువ సుమారు రూ.80 వేలు ఉంటుందని, ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని బాధిత నర్సయ్య కోరుతున్నాడు.

ఆవిర్భావ వేడుకల్లో పాల్గొనండి


మాట్లాడుతున్న ఏరియా జీఎం షాలేమురాజు

ఇల్లెందు: సింగరేణి ఇల్లెందు ఏరియాలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వ హించాలని సింగరేణి నిర్ణయించిందని ఏరియా జీఎం షాలేమురాజు తెలిపారు. మంగళవారం తన కార్యాలయంలో మాట్లాడుతూ... సింగరేణి ఇల్లెం దు ఏరియాలో ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యు లకు ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 24న సాయంత్రం జీఎం కార్యాలయం వద్ద, 25న టేకులపల్లిలో వివిధ విభాగాల మహిళా ఉద్యో గులకు ఆటల పోటీలు ఉంటాయని తెలిపారు. 28న జేకే సింగరేణి హైస్కూల్ గ్రౌండ్‌లో ముగ్గుల పోటీలు, 29న బతుకమ్మ పోటీలు, 30న క్విజ్, దేశ భక్తి గేయాలు, క్రీడాపోటీలు ఉంటాయని తెలిపా రు. వైసీఓఏ క్లబ్‌లో మహిళలకు వారి పిల్లలకు ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా ఉత్తమ గృహాలంకరణ పోటీలలో పాల్గొన దల్చిన వారు 28వ తేదీ లోపు సింగరేణి సేవా సమితీ ఆఫీస్‌లో తెలపాలని పేర్కొన్నారు.

పంచాయతీ ఇన్‌చార్జ్ కార్యదర్శిగా హర్షిణి

ఇల్లెందురూరల్: మండలంలోని చల్లసముద్రం గ్రామపంచాయతీ ఇన్‌చార్జ్ కార్యదర్శిగా హర్షిణిని నియమిస్తూ ఎంపీడీఓ బాలరాజు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు చల్లసము ద్రం కార్యదర్శిగా విధులు నిర్వహించిన వంశీకృ ష్ణను కలెక్టర్ డీపీఓ కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ధనియాలపాడు గ్రామపంచాయతీ కార్యదర్శి హర్షిణికి చల్లసము ద్రం గ్రామపంచాయతీ ఇన్‌చార్జ్ అప్పగించినట్లు ఎంపీడీఓ బాలరాజు వివరించారు.

బీఆర్‌ఎస్ పార్టీలో ఉద్యమ ద్రోహులు..


మాట్లాడుతున్న బత్తుల సోమయ్య

ఇల్లెందు: బీఆర్‌ఎస్ పార్టీలో ఉద్యమ ద్రోహులకే చోటు దక్కిందని, ఉద్యమకారులు ప్రాణాలను బలిచ్చి సాధించుకున్న తెలంగాణలో నామా నాగే శ్వరరావు, తుమ్మల నాగేశ్వరరావులకు దక్కిన గౌరవం.. జైళ్లు, కేసుల పాలైన వారికి దక్కలేదని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్య క్షుడు బత్తుల సోమయ్య ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఇల్లెందులో విలేకరులతో మాట్లా డుతూ.. నెల రోజుల క్రితం పాల్వంచకు చెందిన ఉద్యమకారుడు సయ్యద్ రషీద్ ఆమరణ నిరాహార దీక్ష చేస్తే ఆయన పెట్టిన డిమాండ్లు పరిష్కరిస్తానని కలెక్టర్ హామీ ఇచ్చాడని, నెల రోజులు గడిచినా ఏ ఒక్క డిమాండ్ నెరవేర్చలేదన్నారు. ఈ తరుణంలో సీఎం కేసీఆర్ దృష్టికి ఉద్యమకారుల ఆకాంక్షలు, ఆశయాలను తీసుకుని వెళ్లి పరిష్కారం కోసం కోరేందుకు సోమవారం పాల్వంచ నుంచి ప్రారంభ మైన పాదయాత్రను టేకులపల్లిలో భగ్నం చేశారని ఆరోపించారు. పాల్వంచ నుంచి ప్రగతి భవన్ వరకు పాదయాత్ర చేపట్టాడని దీనివల్ల ఏ వర్గానికి కూడా ఇబ్బంది లేకపోయినా అకారణంగా అరెస్టు చేశారని తెలిపారు. టేకులపల్లిలో అరెస్టు చేసి బోడు, ఆళ్లపల్లి, గుండాల పోలీస్ స్టేషన్లకు తరలిం చినట్లు చెప్పారు. తెలంగాణ ఉద్యమకారుడైన సయ్యద్ రషీద్ తీవ్రవాది, గజదొంగ కాదని, ఎం దుకు పోలీస్ స్టేషన్ల చుట్టూ తిప్పుతున్నారని ప్రశ్నిం చారు. రషీద్‌ను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారులను అణగదొక్కి ద్రోహులకు పెద్దపీట వేశారని గుర్తుచే శారు. అనంతుల మధు, మాదాసు శ్రీనివాసరావు, వద్యా రాజేష్ నాయక్, గుండెబోయిన వెంకటే శ్వర్లు, సురేష్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు


టేకులపల్లి: తనిఖీ చేస్తున్న అధికారులు

పాల్వంచరూరల్: ఫర్టిలైజర్స్ వ్యాపారులు రైతులకు నకిలీ విత్తనాలను విక్రయిస్తే పీడీ యాక్ట్ కింద కేసు పెడతామని వ్యవసాయశాఖ మండల అధికారి శం కర్ హెచ్చరించారు. మండల పరిధిలోని కిన్నెర సాని, మొండికట్ట, పునుకుల గ్రామాల్లోని విత్త నాలు, పురుగుమందుల దుకాణాలను మంగళ వారం వ్యవసాయ, పోలీసుశాఖ ఆధ్వర్యంలో తనిఖీలు జరిపారు. ముందస్తు చర్యల్లో భాగంగా ఏఓ, ఎస్ఐ శ్రీనివాస్‌లు తనిఖీ నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని దుకాణాల్లో లైసెన్స్‌లు, బిల్ బుక్స్, స్టాక్ నిల్వలు, వేబిల్లులును పరిశీలించారు. వానాకాలం సమీపిస్తున్నందున రైతులకు నాణ్యమైన విత్తనాలను మాత్రమే విక్రయించాలని ఊరు పేరులేని, ప్రభుత్వ అనుమతులు లేని నకిలీ విత్తనాలను విక్రయించవద్దని సూచించారు.

సుజాతనగర్: పురుగుమందుల దుకాణాల్లో నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్ప వని అధికారులు తెలిపారు. వ్యవసాయ, పోలీస్‌శాఖ సంయుక్త ఆధ్వర్యంలో మండల కేం ద్రంలోని పురుగు మందుల దుకాణాల్లో మంగళ వారం తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎరు వులు, విత్తనాల విక్రయాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. అధికారులు మాట్లా డుతూ.. విత్తనాలు, ఎరువులు విక్రయించిన సమ యంలో రైతులకు తప్పనిసరిగా రశీదులు ఇవ్వాల న్నారు. నకిలీ విత్తనాలు, ఎరువుల విక్రయంతో రైతులను మోసం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరిం చారు. ప్రభుత్వం సర్టిఫైడ్ చేసిన వాటినే రైతులకు విక్రయించాలన్నారు.


నకిలీ విత్తనాలతో పాటు, నకిలీ పురుగు మం దుల విక్రయాలను పూర్తిస్థాయిలో నియంత్రించేం దుకు వ్యవసాయ, పోలీస్ అధికారులతో నిరం తరం పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. సీఐ రమా కాంత్, వ్యవసాయాధికారిణి జి.నర్మద, ఎస్ఐ పి.తిరుపతిరావు పాల్గొన్నారు.

టేకులపల్లి: నకిలీ విత్తనాలు విక్రయించినా, షాపు నిబంధనలు ఉల్లంఘించినా కఠిన చర్యలు ఉం టాయని జిల్లా టాస్క్‌ఫోర్స్ సీఐ సత్యనారాయణ, టేకులపల్లి సీఐ ఇంద్రసేనారెడ్డి హెచ్చరించారు. ఈ మేరకు టాస్క్‌ఫోర్, పోలీసు, వ్యవసాయ శాఖల ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని పలు విత్తన షాపుల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహిం చారు. ఏడీఏలు లాల్‌చంద్, అఫ్జల్‌బేగం, ఏఓ నీరుడు అన్నపూర్ణ పాల్గొన్నారు.

ఫిష్ ఫుడ్ ఫెస్టివల్‌కు రండి..


మాట్లాడుతున్న మత్స్యశాఖాధికారి వీరన్న


సుజాతనగర్: జూన్‌లో మృగశిర కార్తె సందర్భంగా 6, 7, 8 తేదీలలో కొత్తగూడెంలో ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ ఏర్పాటు చేసినట్లు జిల్లా మత్స్యశాఖాధికారి బి.వీరన్న తెలిపారు. స్థానిక సింగభూపాలెం చెరు వును మంగళవారం సందర్శించిన ఆయన ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంపై మత్స్యకారులకు అవ గాహన కల్పించారు. మాట్లాడుతూ.. మత్స్యకారుల కుటుంబాలు ఆర్థికంగా బలపడేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. చేపలతో వివిధ వంటకాలు ఎలా చేయవచ్చో తెలిపేందుకు ఈ సంఘం నుంచి 15 మందికి ఈనెల 25, 26, 27 తేదీలలో హైదరాబాద్‌లో శిక్షణ ఇప్పించడం జరుగుతుంద న్నారు. ఈ శిక్షణలో చేప పకోడి, చేప ఫ్రై, చేప బిర్యానీ, చేప కర్రీ తదితర వంటకాలను నేర్పిం చడం జరుగుతుందన్నారు. హైదరాబాద్‌లో శిక్షణ అనంతరం కొత్తగూడెంలో జరిగే ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ లో ఈ వంటకాలను ప్రదర్శించడం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో మత్స్యకారులు బానోత్ సూర్యం, సాయిలు, లింగం లక్ష్మయ్య, మున్నా, వీరన్న తదితరులు పాల్గొన్నారు.



అటెన్షన్ ప్లీజ్

ఈ రోడ్డుకు మోక్షమెన్నడో?

టేకులపల్లి మండలం కోయగూడెం పం చాయతీ ఇప్పలతండా నుంచి లచ్చగూడెం వరకు సుమారు రెండున్నర కిలోమీటర్ల బీటీ రోడ్డుకు మోక్షం లభించడం లేదు. అధికారుల నిర్లక్ష్యం, కాంట్రాక్టర్ ఇష్టారాజ్యం కారణంగా రోడ్డు నిర్మాణంలో జాప్యం జరుగుతోంది. కం కర, చిప్స్ వేసి వదిలేశారు. నెలలు గడుస్తున్నా రోడ్డు నిర్మాణం జరగడం లేదు. కంకర తేలిన రోడ్డులో ప్రయాణం ప్రమాదకరంగా మారిం ది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. – టేకులపల్లి



ప్రశ్నించాల్సిన అధికారి : కోట వీరబాబు, ఎంపీడీఓ, టేకులపల్లి
సెల్ నెంబర్: 9281479238